
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 21 నవంబర్ 2025 పేజీలు : 14



2 లో..



22 నుండి సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం

## 80 కోట్ల మంది పేద ప్రజలకు ఉచిత
# బియ్యం పంపిణీ

భారత ప్రజాపంపిణీ వ్యవస్థను చూసి ప్రపంచదేశాలు ఆశ్చర్యపో తున్నాయి

ఆహార భద్రత వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి

కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి





11

ఆహార భద్రతలో భాగంగా దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రతినెల 5 కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు.

## భవిష్యత్‌కు దారి చూపెట్టేవి
# గ్రంధాలయాలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

సూర్యాపేట పట్టణంలోని జిల్లా గ్రంధాలయ కేంద్రంలో నిర్వహించిన గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి గ్రంధాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి భవిష్యత్ లో స్థిర పడాలని ఆకాంక్షించారు.విద్యార్థులు గ్రంధాలయంలో వార్త పత్రికలు,కథల పుస్తకాలు, నావెల్స్ చదివి జ్ఞానాన్ని పెంపొడించుకోవాలని అలాగే ప్రతి రోజు 5 పేజీలు చదివి అలవాటు గా మార్చుకోవాలని కోరారు. ఆదునాతన సౌకర్యాలతో...మిగతా 2లో



వార్త 2లో

# పుణ్యలింగేశ్వరస్వామి, అనాధల దర్శనంతో నా జీవితం ధన్యమైంది

ప్రముఖ సినీనటుడు డా. రాజేంద్ర ప్రసాద్

# శిదిలావస్థలో ఇల్లు.. పొంచివున్న ప్రమాదం

### తగు చర్యలు చేపట్టాలంటూ సబ్ కలెక్టర్ కు వినతి

మిర్యాలగూడ, నవంబర్ 20,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్ నగర్ లో ఉన్న కృష్ణవేణి హై స్కూల్ వద్ద శిధిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న ఇంటిని తొలగించి తగు రక్షణ చర్యలు చేపట్టాలంటూ గురువారం సమీప కాలనీవాసులు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 25 సంవత్సరాలు పైగా నిర్మించిన ఇల్లు శిధిలావస్థకు చేరుకుందని ఇటీవల కురిసిన వర్షాలకు ఒకవైపు కూలిపోయి ప్రమాదకర స్థితిలో ఉందన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆ ప్రదేశంలోనే ఆటలాడుతూ, తిరుగుతుంటారని అనుకోని ప్రమాదం జరిగితే పెద్ద నష్టం జరుగుతుందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి సదరు ఇంటిని తొలగించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే శ్రీరాములు, హరి ప్రసాద్, కోళ్ల శ్రీనివాస్, విజయ తదితరులు పాల్గొన్నారు.



# రుద్ర లింగేశ్వర స్వామి వద్ద అమావాస్య ప్రత్యేక పూజలు



వార్త 2లో

# భవిష్యత్‌కు దారి చూపెట్టేవి గ్రంథాలయాలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






(మొదటి పేజీ తరువాయి)

నూతన భవనం త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. అనంతరం గ్రంధాలయం వారోత్సవాలులో భాగంగా నిర్వహించినవ్యాస రచన, ఉపన్యాసం పోటీ, చిత్ర లేఖనం పోటీలలో ప్రతిభ చుపిన వారికి బహుమతులు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లక్ష రూపాయల చెక్కును విరాళంగా గ్రంధాలయముకు అందజేశారు. ఈ కార్యక్రమమునకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి బాలమ్మ, స్థానిక ప్రతి నిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22 నుండి సాగర్ టు శ్రీశైలం లాంఛీ ప్రయాణం ప్రారంభం

## పకృతి ప్రేమికులను కనువిందు చేయనున్న శ్రీశైలం లాంచి ప్రయాణం

**నాగార్జునసాగర్ నవంబర్ 20 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణం (జలాశయం మీదుగా) ఒక అద్భుతమైన మరియు మరపురాని అనుభూతి. ఇది కేవలం ప్రయాణం మాత్రమే కాదు, చారిత్రక మరియు సహజ సౌందర్యాల కలయికతో కూడిన ఒక యాత్రఎప్పటినుంచో ఎదురు చూస్తున్నటువంటి పకృతి ప్రేమికులకు పర్యాటకశాఖ వారు నల్లమల్ల అడవి అందాలను వీక్షిస్తూ ఈనెల 22 నుంచి నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం లాంచ్ ప్రయాణం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, పకృతిని ఆహ్వాని ఆస్వాదిస్తూ కొనసాగి ప్రయాణం, నాగార్జునసాగర్ జలాశయం నుండి లాంచి ప్రయాణం ప్రారంభం కాగానే



నాగార్జునకొండ, అనుపు మల్లయ్య గట్టు, సమీప నుంచి ముందుకు వెళ్తుండగా, జండా చెట్టు, గద్దెల, ఆలాటం, నల్ల వాగు ప్రాంతాలు ఎదురవుతాయి. లాంచీ జలాశయం మీదుగా ముందుకు సాగుతున్న కొద్దీ, పచ్చని ప్రకృతి మధ్యలోకి అడుగుపెడతారు: ?కృష్ణా నది యొక్క విస్తారమైన జలాశయం: రెండు వైపులా దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో నీలిరంగులో ప్రశాంతంగా ప్రవహించే కృష్ణా నది యొక్క విస్తారమైన జలాశయం మనసుకు ఆహ్లాదాన్ని స్తుంది. నీరు చాలా లోతుగా మరియు ప్రశాంతంగా ఉంటుంది. ?నల్లమల అడవుల అందాలు: లాంచీ ప్రధానంగా నల్లమల అడవుల గుండా ప్రయాణిస్తుంది. ఎత్తైన కొండలు, దట్టమైన అడవులు గుహలు, మరియు దారి పొడవునా పచ్చని వృక్షజాలం కనిపిస్తుంది. ?క్రమంగా ఇరుకైన మార్గ ప్రయాణం శ్రీశైలం చేరుకునే కొద్దీ, జలాశయ మార్గం క్రమంగా ఇరుకుగా మారుతుంది. పర్వతాలు నదికి మరింత దగ్గరగా వచ్చి, కృష్ణా నది ఒక లోతైన లోయ లోకి ప్రవహిస్తున్న అనుభూతి కలుగుతుంది, నది ఒడ్డున నీరు తాగడానికి వచ్చే కొన్ని వన్యప్రాణులు పక్షులు మీరు చూడగలుగుతారు, ఎందుకంటే ఇది

టైగర్ రిజర్వ్ ప్రాంతం గా ఉంది. సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం కోసం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈనెల 22 శనివారం నుండి సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పర్యాటక వృద్ధి సంస్థ ఉన్నతాధి కారులు ఒక ప్రకటనలో తెలిపారు. నాగార్జునసాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు వన్ వే పెద్దలకు 2000 రూపాయలు, పిల్లలకు1600 రూపాయలు





( 5 నుండి10 సంవత్సరంలు), సాగర్ నుండి లాంచీలో శ్రీశైలం వెళ్లి తిరిగి అదే లాంచీలో మరుసటి రోజు సాగర్ రావడానికి పెద్దలకు 3250 రూపాయలు పిల్లలకు 2600 రూపాయలు గా టికెట్లను కేటాయించారు

లాంచీ ప్రయాణంలో మధ్యాహ్నం భోజనం సౌకర్యము లాంచీలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 22 నుండి ప్రతి శనివారము టికెట్ల బుకింగ్ ఆధారంగా సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సోమవారం నుండి శుక్రవారం వరకు100 టికెట్లను బుక్ చేసుకుంటే ప్రత్యేకంగా సాగర్ నుండి శ్రీశైలానికి లాంచీ ప్రయాణాన్ని ఏర్పాటు చేయనున్నట్లుగా వారు తెలిపారు. ఆన్లైన్ టికెట్ల కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ టి జి టి డి సి. ఇన్ వెబ్ సైట్లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ :9848540371, 9848125720, మరియు నాగార్జునసాగర్ లాంచీ యూనిట్ :7997951023 ఫోను నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# పుణ్యలింగేశ్వరస్వామి, అనాధల దర్శనంతో నా జీవితం ధన్యమైంది

### ప్రముఖ సినీనటుడు డా. రాజేంద్ర ప్రసాద్

**చౌటుప్పల్, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి )**

జీవితంలో తాను ఎన్నో ఆలయాలు సందర్శించినప్పటికీ శ్రీ పుణ్యలింగేశ్వరా స్వామి ఆలయ దర్శనంతో తన జీవితాన్ని ధన్యం చేసుకున్నానని ప్రముఖ సినీనటులు, నట కిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేసారు. గురువారం నాడు ఆయన చౌటుప్పల్ పట్టణంలో వెలిసిన శ్రీ పుణ్యలింగేశ్వరస్వామి ఆలయాన్ని, అమ్మా నాన్న అనాథుల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. కార్తీక మాసం చివరి గురువారంపుణ్యలింగేశ్వర స్వామి క్షేత్రంలో పంచ మహా యాగాల పూర్ణహుతిని సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు శంకర గురూజీ తో పాటు డా. రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా యాగాలను ముగించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటివరకు తాను ఎన్నో సినిమాల్లో నటించానని, అయితే "ఆ నలుగురు" చిత్రం మాత్రమే తనకు ఎంతో తృప్తినిచ్చిందని, అలాగే ఒకే చోటా అన్ని లింగాలు ఉన్న శ్రీ పుణ్య లింగేశ్వరా స్వామి ఆలయ దర్శనం చేసుకోవడం అంతే తృప్తినిచ్చిందన్నారు. ఒకే చోటా మానవ సేవా, మాధవ సేవా ఈ పుణ్యక్షేత్రంలో జరగడం గొప్ప విషయమంటూ పుణ్యక్షేత్ర వ్యవస్థాపకులు శంకర గురూజీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, పుణ్యక్షేత్రం నిర్వాహకులు, అనాధలు పాల్గొన్నారు.



# రుద్ర లింగేశ్వర స్వామి వద్ద అమావాస్య ప్రత్యేక పూజలు

చౌటుప్పల్ నవంబర్ 20 ( ప్రజా జ్యోతి ): అమావాస్య, గురువారం సందర్భంగా రాచకొండ లక్ష్మీ నరసింహ దేవస్థానం ఎదుట గుట్టపై వెలసిన సయంబు జలాద్రి రుద్ర లింగేశ్వర స్వామి వద్ద గురువారం పీపల్ పహాడ్ అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొని శివునికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు మల్లేష్ స్వామి, బద్దం మహేందర్ రెడ్డి స్వామి, సిలివేరు నరేష్ స్వామి, కుమార్ స్వామి, శ్రీశైలం స్వామి, శశి స్వామి, సాయి స్వామి, అనిల్ స్వామి, కార్తిక్ స్వామి, రవి స్వామి, నునె సహదేవ్, జినవోని శ్రీను, పూజారి లక్ష్యం పంతులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి కరపత్రాల ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్ పల్లి, నవంబర్ 20( ప్రజా జ్యోతి ):

మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం లో ఈనెల 27వ తేదీన జరగబోవు వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి పంచలోహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఉన్నందున నకిరేకల్ ఎమ్మెల్యే సొంత నివాసంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కరపత్రం ఆవిష్కరించి అయ్యప్ప స్వాములు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు, పుల్లెంల శ్రీనివాస్, గడ్డం శివరాం, బైరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, నడింపల్లి నాగరాజు స్వామి, రాధారపు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సట్టుసత్తయ్య, జేరిపోతులభరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి గ్రామీణ కుటుంబసర్వే

ఆలేరు నవంబర్ 20,( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కంది గడ్డ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఇంటింటికి గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోగ్రామీణ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో అనేక రకాలుగా అన్ని వర్గాల ప్రజల సమస్యలు నెలకొన్నాయని పాలకులు మారుతున్నారు తప్ప ప్రజల బ్రతుకులు మారడం లేదని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి మొత్తం కుంటుపడిందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అన్నారు ప్రజలకు కావాల్సింది గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని గ్రామంలో మొత్తం పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు గ్రామంలో అనేక మంది పేదలు తమ సొంత ఇంటి కల నెరవేరక ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలో పేదలకు సరిపడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గ్రామ పంచాయతీకి సొంత భవనం ఏర్పాటు చేయాలని గ్రామంలో ఎక్కువగా వ్యవసాయ కూలీలు ఉన్నారని ఉపాధి హామీ పనులు తమకు కల్పించడం లేదని పని కల్పించినప్పటికీ డబ్బులు అందించడంలో తాత్సారం చేస్తున్నారని ఉపాధి హామీ పనిపై గ్రామంలో పేదలు అసంతృప్తి వ్యక్తం చేశారు వ్యవసాయం చేయడానికి నీతి వసతులు లేకపోవడం అంతో ఇంతో కడుపు నింపుతున్న ఉపాధి హామీ పనులు కూడా లేకపోవడం వలన పేదలు విద్య వైద్యం కోసం పేద కుటుంబాలు లక్ష ల రూపాయలు అప్పుల్లో కూరుకు పోతున్నాయని అన్నారు. ఈ సర్వే ద్వారా గ్రామంలో ప్రజల వద్ద అనేకమైనటువంటి సమస్యలు మా దృష్టికి వస్తున్నాయని భవిష్యత్తులో ఈ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు, సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ ,శాఖ కార్యదర్శి లక్ష్మి గుగులోతు ,రమేష్ ,శీను చింటూ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం తిరగ బడాలి-

## నాలుగు నాలుగులేబర్ కోడ్స్ రద్దు చేయాలి




నార్కట్ పల్లి, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డితుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు మండల మహాసభ బోలేదు సైదులు అధ్యక్షతన జిఎస్ఆర్ ఫంక్షన్ లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు. బిజెపి బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమనగంటి ఐలయ్య,కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి,మంద గోపాల్ ఎల్లయ్య, లింగస్వామి, అరుణ,జ్యోతి, లక్ష్మమ్మ,వసంత ,తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డిప్, లాటరీ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ గోపాల్ రెడ్డి

కోదాడ రూరల్, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి ) :

లక్కీ డిప్, లాటరీ, చీటి డ్రా పేర్లతో జరుగుతున్న మోసపూరిత కార్యకలాపాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొంత మొత్తంలో డబ్బు చెల్లిస్తే ప్లాట్లు, బైకులు, విలువైన వస్తువులు,



పెద్ద మొత్తంలో నగదు గెలుచుకోవచ్చని ఆకర్షణీయ ప్రకటనలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం చట్టరీత్యా నేరమని, పౌరులను మోసం చేస్తూ చట్ట వ్యతిరేకంగా లాటరీలు, లక్కీ డిప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి మోసపూరిత ప్రచారాలను నమ్మవద్దని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

# అక్రమ డిప్యూటేషన్లను నిలిపివేయాలి.


ఆలేరు నవంబర్ 20 (ప్రజా జ్యోతి)

అక్రమంగా నిర్వహిస్తున్న డిప్యూటేషన్లను నిలిపివేయాలని వెంటనే పిఆర్సి వెయ్యాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేతుకు సైదులు అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల మహాసభ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ యాదవ్, సయ్యద్, కోశాధికారి అంజయ్య, సహాయ అధ్యక్షుడు సత్యం, సిద్దేశ్వర్, బాలరాజు ,నరేష్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.




## కార్తీక మాసం చివరి రోజు సందర్భంగ శివాలయంలో ప్రత్యేక పూజలు

నార్కట్ పల్లి, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి ):మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న శివాలయంలో అమావాస్య కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా అన్నభిషేకం, గోపూజ అభిషేకలు,అర్చనలు,సప్త హరతులు, మొదలగు కార్యక్రమంలు ఘనంగాజరిగాయి. అన్నభి షేకం చేయించిన భక్తులు జెర్రి పోతుల సత్తయ్య పద్మ భరత్ నాగలక్ష్మి గోపూజ లొ మహిళలు అందరు గోవుకు చీర,సారా,వడి బియ్యం, పోసి గోపూజాను ఘనంగా జరిపించారు. కార్యక్రమానంతరం అన్నదానం చేశారు. అన్నదానం చేయించే వారిని శాలువలతో సత్కరించారు. కార్యక్రమం లొ శివాలయం ఛైర్మెన్ పుల్లెమ్లా శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ, యాద వెంకన్న సునీత,ఆలయ అర్చకులు నిడి గొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతులు ధర్మకర్తలు జేరిపోతుల పద్మ,కర్నాటి రమాదేవి, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## మహిళ సాధికారిత కేంద్రం కో ఆర్డినేటర్ చైతన్య

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20(ప్రజాజ్యోతి):**



గురువారం తిరుమలగిరి,తుంగతుర్తి మండలాలలోని మామిడాల,గొట్టిపర్తి,రావుల పల్లి,గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమలు నిర్వహించారు.ప్రతి వర్గానికి బాల్య వివాహాల వల్ల కలిగే హానికారక ప్రభావాలు,చట్టపరమైన శిక్షలు,పిల్లల భవిష్యత్‌పై కలిగే



ప్రభావాలను వివరించి అవగాహన కల్పించారు.చిన్నారుల విద్య,ఆరోగ్యం మరియు భద్రతను కాపాడటంలో బాధ్యతను వివరించారు.బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు.సమాజంలోని ప్రతి వ్యక్తి చిన్నారుల భవిష్యత్తు రక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు . బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థుల సహకారం అత్యంత కీలకమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండీ నాగులుమీరా,చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సెంటర్ నుండి మహిళా సాధికారత కేద్రం నుండి చైతన్య, వినోద్ ఐ సి డి ఎస్ టీచర్స్,రమాదేవి, ఐ సి డి ఎస్ సెక్టార్ సూపర్వైజర్స్ ఖైరున్నిసా బేగం వారు సయుక్తంగా కలిసి మరియు గ్రామాల్లో క్షేత్రస్థాయి స్కూల్ టీచర్స్ ఆశాలు ప్రభుత్వ ప్రతినిధులు సంబంధిత అధికారులు మరియు సిబ్బంది గ్రామంలో పర్యటించి,ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రములో గ్రామ ప్రజలతో పాటు పిల్లలు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్, టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం



**అనంతగిరి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):**

అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీలో నేటి తో జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్ , కాలేజీ వైస్ ప్రెసిడెంట్ కే. జైపాల్ రెడ్డి, ఎస్టాబ్లిష్మెంట్ ఆఫీసర్ కొరుప్రోలు పాండురంగప్రసాద్,అకౌంటెంట్ శ్రీ ఎం భూపతిరావు హాజరు అయ్యి ముందుగా జ్యోతి ప్రజ్వలన చెసి గ్రంధాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాదన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా నిర్వహించిన క్విజ్ వక్తృత్వ , వ్యాస రచన , బుక్ ఆన్ స్పాట్ రివ్యూ , లైబ్రరీ బెస్ట్ యూసర్ అవార్డ్స్ విభాగాలలో విజేతలుగా భండారు గీతిక, దుర్గాభవాని, వైష్ణవీదేవి, ఉపేంద్రమ్మ,ఈటిక శ్రీజ, శ్రీచందన,శ్రీమయి,లావణ్యవర్మ, అమీషా, హిమబిందు ,చరణ్, కావ్య , ధనుసై లకు బహుమతులను అందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకత మరియు ఉపయోగాలు వివరించారు. మనదేశ స్వతంత్ర పోరాటంలో గ్రంథాలయాల పాత్ర ముఖ్యమైనది అని ఆలోచనల అక్షర రూపము ఒక మంచి పుస్తకం అన్నారు ఈకార్యక్రమాన్ని లైబ్రరీయన్ డాక్టర్ జి. సాయిప్రసాద్ మరియు గ్రంథాలయ సిబ్బంది పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగ అధిపతులు,భోధన, బోధనేతర సిబ్బంది ,ఇంజనీరింగ్ డిప్లమా మేనేజ్మెంట్ సైన్స్ విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కారు దొంగకు దేహశుద్ధి... పట్టపగలే చోరీకి యత్నం

**ఆలేరు నవంబర్ 20 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రం లో బస్టాండ్ ఆవరణం వద్ద పట్టపగలే కారు చోరీకి యత్నించిన ఓ దొంగకు స్థానికులు దేహశుద్ధి చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధికి 6 వ వార్డు బహదూర్ పెట కు చెందిన వట్టిపల్లి శ్రీనివాస్ తన కారును ఖాళీ స్థలంలో పార్క్ చేసి వెళ్లడాన్ని గమనించిన ఓ వ్యక్తి దానిని దొంగిలించడానికి ప్రయత్నించాడు. దీనిని పసిగట్టిన స్థానికులు వెంటనే అప్రమత్తమై అతడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం ఆ దొంగను పోలీసులకు అప్పగించారు. ఆలేరు ఎస్ హెచ్ ఓ యాలాద్రి మాట్లాడుతూ మెంటల్



గా ప్రిపేర్ అయ్యి కారులో ఓనర్ సీట్లు కూర్చొని సూర్యాపేటకు పోదాం పా అని చెప్పడంతో దొంగ అని భావించి పోలీస్ స్టేషన్కు తీసుకోవచ్చారన్నారు . అతని ఆరా తీయడంతో షాక్కు గురై మెంటల్ గా ఉన్నాడని నిర్ధారించడం జరిగింది .

# పాము కాటుకు గురై కూతురుని కోల్పోయిన తల్లికి ఆర్థిక సహాయం అందించిన రాపోలు నవీన్ కుమార్

**నేరేడుచర్ల. నవంబర్ 20 (ప్రజాజ్యోతీ)**

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామం నందు దుబ్బాలమీద నివసించే వస్తం త్రివేణి కొన్నిరోజుల క్రితం పాము కాటుకు గురై చనిపోయిన విషయం తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించి త్రివేణి తల్లి అయినటువంటి రమణ కు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించిన బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ఈ సందర్భంగా రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ మనం చేసే సహాయం చిన్నదైనా పెద్దదైన మనకు ఎప్పుడైనా తిరిగి తప్పకుండా వస్తుంది అని గ్రామాల్లో సర్పంచ్ లు లేకపోవడం వల్ల పరిశుద్ధం పడికేసింది అని గ్రామాల్లో చెత్త పేర్కొనడం వలన అనేక మంది పాముకటు తెలు కాటుకు గురి అవుతున్నారు అని గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లినా అక్కడ సరైన చికిత్స లేకపోవడం వలన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది అని ఇలా జరిగిన వారికి ప్రభుత్వం నుండి కూడా ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ యూత్ నాయకులు పొన్నం సుకెందర్ గౌడ్ సామాజిక కార్యకర్త తకెళ్ళ నాగార్జున పాల్గొన్నారు



# పందులు పెంచేవారు జాగ్రత్త వహించాలి

## మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**ఆలేరు నవంబర్ 20, (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ప్రజలు నివసించే ప్రాంతాల్లో పందులు సంచరిస్తున్నాయి వాటిని పెంచే పెంపకం దారులు జాగ్రత్త వహించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ బర్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయం యందు పందుల పెంపకం యజమాలతో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పందులు ప్రజలు నివసించే ప్రాంతాలలో సంచరించకుండా చూడాలని దీనిని ఉల్లగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, ఇన్చార్జి స్వామి, పందుల పెంపకం దారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సంఘ బంధం నూతన కమిటీ ఎన్నిక



**నాంపల్లి,నవంబర్,20(ప్రజాజ్యోతి)**

:మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఏపిఎం శోభరాణి, సీసీ వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం తుమ్మలపల్లి సంఘ బంధం నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలుగా వాదాసు అబ్బమ్మ, ఉపాధ్యక్షురాలుగా అన్నెపాక కాశమ్మ, కార్యదర్శి రేవల్లి రజిత, సంయుక్త కార్యదర్శి అన్నెపాక యాదమ్మ, కోశాధికారి అన్నెపాక రామేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికనారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ సంఘాల అభివృద్ధి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏ కళ్యాణి, సంఘం లీడర్లు పాల్గొన్నారు.

# యాదగిరి మృతదేహానికి నివాళులు.

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో నాలుగో వార్డులో కాటమయ్య బస్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి యాదగిరి గుండెపోటుతో మరణించగా గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి యాదగిరి పార్తిపదేహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎజాస్, నీల వెంకటస్వామి, విజయ్ కుమార్, అంగిడి ఆంజనేయులు,శివరావు, భాస్కర్, సిద్ధులు, పాండు ,సాయినాథ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా రవిశంకర్

**హాలియా,నవంబర్20(ప్రజా జ్యోతి) :**



బహుజన సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా రావులపాటి రవిశంకర్ ను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాంశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం నియామక పత్రం అందుకున్న సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆధ్వర్యంలో పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# తక్కువ ధరకే బంగారం అంటూ... లక్షలు కొల్లగొడుతున్న అంతర్రాష్ట్ర ముఠా

### ఆటకట్టించిన పోలీసులు

### 5 లక్షల నగదు,200 గ్రాముల నకిలీ బంగారు నాణేలు,కారు స్వాదీనం

**మిర్యాలగూడ, నవంబర్ 20,( ప్రజాజ్యోతి ):**

అన్నా బావున్నారా.. నేను మీ ఊర్లో గతం లో పలనా వాళ్ళ దగ్గర పనిచేశా.. మా వాళ్లకు గుప్త నిధులు దొరికాయి.. బంగారం మీకు తక్కువ ధరకు ఇప్పిస్తా.. కావాలంటే బంగారం పరీక్ష చేసుకున్నాకే పైకం ఇవ్వండి అంటూ.. నమ్మకంగా నమ్మబలుకుతూ.. ఆపై నకిలీ బంగారం అంటకడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలలో లక్షలు కొల్లగొడుతున్న కర్ణాటకకు చెందిన అంతర్రాష్ట్ర ముఠా ఆట కట్టించారు మిర్యాలగూడ టూ టౌన్,నల్లగొండ సిసిఎస్ పోలీసులు.



గురువారం స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు నిందితుల వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం బళ్ళారి జిల్లా కుడ్లిగి మండలం, హురిలి కలు, కొరచరహల్లి కి చెందిన గోవిందప్ప, మహేష్, లోహిత్, నాగప్ప, ప్రసన్న గంగప్ప లు ముఠా



గా ఏర్పడి ఈజీగా లక్షలు కొల్లగొట్టేందుకు పథకం వేశారు. దానిలో భాగంగా ప్రస్తుతం బంగారం రేట్లు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో ప్రజల అమాయకత్వాన్ని, అత్యాశను ఆసరాగా చేసుకుని తమకు గుప్త నిధులు దొరికాయని, బంగారు నాణేలను తక్కువ ధరకే అందజేస్తామని నమ్మబలుకుతూ ముందుగా ఒరిజినల్ బంగారు నాణ్యాలు ఇస్తూ వాటిని పరీక్షించుకుని నమ్మకం కుదిరాకే కొనుగోలుకు రావాలంటూ నమ్మబల్కుతూ వచ్చారు. వాటిని పరీక్షించి నిజమైన బంగారం కావడంతో తక్కువ ధరకు బంగారం వస్తుందని ఆశతో అనేకమంది ముఠా సూచన మేరకు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని కర్ణాటక కు వెళ్లి డబ్బులు అందించేవారు. అనుమానంతోమరొకసారి పరీక్షించు కుంటామంటే పోలీసులు ఇస్తారంటూ నానహంగామా చేసి భయపెట్టి వాళ్లకు నకిలీ బంగారం అంటగట్టి డబ్బులతో ఊడయించేవారు. ఈ క్రమంలో జగిత్యాల జిల్లా కోరుట్ల టౌన్ కు చెందిన కారపు శ్యాంసుందర్, తన మిత్రుడైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పలనాడు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన స్నేహితుడి వద్దకు వెళ్లి తిరిగి వెళుతున్న క్రమంలో మిర్యాలగూడ పట్టణంలోని ఉషారాణి హోటల్ వద్ద ఆగిన క్రమంలో సదరు నిందితులు అతనితో మాటలు కలిపి బంగారం విషయం వెల్లడించారు. వారి మాయ మాటలు నమ్మి తక్కువ ధరకు బంగారం వస్తున్నదన్న ఆశతో వారికి 12 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. అతన్ని కర్ణాటకలోని బనికల్ వద్ద కలవాలంటూ తెలిపారు. కానీ అనుమానం వచ్చిన బాధితుడు తాము ముందుగా కలిసిన మిర్యాలగూడ ఉషారాణి హోటల్ వద్దనే కలుస్తానని తెలుపటంతో సరేనని అక్కడికి చేరుకున్న నిందితులు నకిలీ బంగారాన్ని 250 గ్రాములు అప్పగించారు. మరోసారి అనుమానించిన బాధితుడు వాటిని పరీక్షించు కోవాలని తెలపడంతో పోలీసులు



వస్తున్నారంటూ మాయ మాటలతో భయభ్రాంతులకు గురిచేసి, 12 లక్షల నగదు తీసుకొని కారులో హుడాయించారు. దీంతో తనకు ఇచ్చింది నకిలీ బంగారం అని తేలడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసులు ఛాలెంజ్ గా తీసుకున్న టూ టౌన్ పోలీసులు, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా పథకం ప్రకారం వలపన్ని కేసును చేదించారు. నిందితుల్లో గోవిందప్ప పట్టుబడగా, మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారు. పట్టుబడ్డ నిందితుడి వద్ద ఐదు లక్షల నగదు, 200 గ్రాముల నకిలీ బంగారు బిళ్ళలు, ఒక కారు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. కేసును చాకచక్యంగా ఛదించిన సిసిఎస్ సిఐలు జితేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాలగూడ టూ టౌన్ సిఐ జె.సోమనర్సయ్య, ఎస్సై రాంబాబు, సిసిఎస్ ఎస్ఐ దాచేపల్లి విజయకుమార్, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన్ గిరి, పుష్పగిరి, కానిస్టేబుల్ వెంకట్, మహేష్, సాయి, రామకృష్ణ, లక్ష్మయ్య రాజశేఖర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎవరైనా మాయమాటలతో మభ్యపెట్టినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కాగా మిర్యాలగూడ పట్టణంలోని అనేకమంది బాధితులు ఈ ముఠాభారినపడి లక్షలు పోగొట్టుకున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఓ బంగారు నగల తయారీ వ్యాపారి కూడా 23 లక్షల పోగొట్టుకొని, ఊరు వదిలి వెళ్ళిపోయినట్లు సమాచారం.



# పిల్లల భవిష్యత్తుకు దెబ్బతీసేలా చేసే బాల్యవివాహాలు చట్టరీత్య నేరం.. ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ

## బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం

**తుంగతుర్తి, నవంబర్ 20,(ప్రజా జ్యోతి):**




పిల్లల భవిష్యత్తు దెబ్బతినేలా చేసే బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, అటువంటి వివాహాలు జరిగే సందేహం వచ్చిన వెంటనే బాధ్యత గల పెద్దలు 1098,100 181,14567నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తుంగతుర్తి ఐ సి డి ఎస్ సి డి పి ఓ శ్రీజ




సూచించారు. గురువారం మండల పరిధిలోని సింగారం తండా, వెంపటి, మానాపురం, గ్రామాల్లో బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తల సంయుక్తంగా ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీజ మాట్లాడుతూ..బాలికల రక్షణ, విద్య ప్రాధాన్యత పై ప్రభుత్వ కార్యక్రమ మైన "బేటీ బచావో %-% బేటీ పడావో" పై జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి బాలిక సురక్షితంగా ఉండాలని, ఆమెకు నాణ్యమైన విద్య అందాలని అన్నారు. బాలికలపై జరిగే వేధింపులను అరికట్టడం, బాల్య వివాహాలకు చెక్ పెట్టడం, పాఠశాల చదువు మానేయకుండా చూడటం ప్రతి కుటుంబం, సమాజం బాధ్యత అని తెలిపారు.అధికారులు గ్రామం నుండి పట్టణం వరకు ప్రతి కుటుంబం బాలికల భవిష్యత్తు కోసం కలిసి పని చేస్తేనే నిజమైన సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ కల్చరల్ ప్రదర్శనల ద్వారా బాలికల విద్య ప్రాధాన్యతను ప్రచారం చేశారు. అనంతరం అందరితో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్యామల, జిల్లా బాలల పరిరక్షణ విభాగం శ్రీలక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ మెంబెర్ ఉమా మహేశ్వరీ, సఖి సెంటర్ శైలజ, మహిళా సాధికారత కేద్రం భవ్య శ్రీ,ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, వివిధ పాల్గొన్నారు.

# కార్తీక మాసం వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**యాదగిరిగుట్ట నవంబర్20(ప్రజా జ్యోతి)**

కార్తీక మాసం పురస్కరించుకుని యాదగిరిగుట్ట మండలం మల్లాపురం సమీపంలో ఉన్న యాదగిరిగుట్ట దేవస్థాన తోటలో తులసీ దామోదర కళ్యాణము, శ్రీ సత్యనారాయణ స్వామి వారి



వ్రతము నిర్వహించటం జరిగింది.అనంతరం కార్తీక వనభోజనము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనంలో భాగంగా అందరితో కలిసి భోజనం చేశారు..ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి , అనువంశిక ధర్మకర్త , పాత్రికేయులు, ఆలయ అధికారులు, సిబ్బంది, సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు, పోలీసు శాఖ వారు పాల్గొన్నారు.



# సేవాభావానికి నిలువెత్తు నిదర్శనం లైన్స్ క్లబ్

## లైన్స్ క్లబ్ జిఎంటి కోఆర్డినేటర్ గుడి వెంకటేశ్వరరావు

## ఓరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు

**తుంగతుర్తి, నవంబర్ 20,(ప్రజా జ్యోతి):**

సామాజిక సేవ అంటే మాటల్లో కాదు%౫% కార్యాల్లో చూపించేదే నిజమైన సేవ. ఆ మాటను ఆచరణలో చూపిస్తూ లయన్స్ క్లబ్ బృందం ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంటోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు, విద్యా రంగం నుంచి వైద్య సేవల వరకుఎక్కడ అవసరం ఉన్నా అక్కడ లయన్స్ క్లబ్ సభ్యుల సానుభూతి కరచాలనం కనిపిస్తోంది.ఇటీవలి కాలంలో తుంగతుర్తి మండల వ్యాప్తంగా నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ, పాఠశాలల్లో స్వచ్ఛత కార్యక్రమాలు, పేద కుటుంబాలకు ఆహార పంపిణి వంటి సేవా కార్యక్రమాలు ప్రజల నుంచి విశేష స్పందన అందుకున్నాయి. అందులో భాగంగా ఓరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం సూర్యాపేట లైన్స్ క్లబ్ సౌజన్యంతో ఆయన కుమారులు లైన్స్ క్లబ్ సభ్యులు ఓరుగంటి సుభాష్,శ్రీనివాస్ సహకారంతో సుమారు 120 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుడిపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...ప్రజల కోసం పరితపించే మనసు ఉంటే ఎంత పెద్ద సేవలు చేయగలమో లయన్స్ క్లబ్ చూపిస్తోందన్నారు. ఓరుగంటి సత్యనారాయణ పేద ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు.ఆయన కుమారులు సుభాష్,శ్రీనివాసులు చేసే ఈ సేవలు మరువలేనివనీ.. సమాజానీకి స్ఫూర్తినిచ్చేవి అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి కొండల్ రెడ్డి, తుంగతుర్తి లైన్స్ అధ్యక్షులు పాలవరపు సంతోష్, ప్రధాన కార్యదర్శి గుండ గాని రాము, ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి, పప్పుల వెంకన్న ఎనగందులగిరి ఎనగందుల సంజీవ, ఓరుగంటి సుశీల, లైన్స్ క్లబ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నాంపల్లి, నవంబర్,20(ప్రజా జ్యోతి)

:మాజీ మంత్రి, మునుగోడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దివంగత నేత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ నాంపల్లి మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, డైరెక్టర్ బెల్లి సత్తయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు నాంపల్లి సంజీవ, గౌర్ కిరణ్, గంజి సంజీవ, కాశిమల్ల జంగయ్య, నేర్లకొండ రవి, కస్తూరి శ్రీరామ్, నేర్లకొండ సైదులు, కోరె నగేష్, కస్తూరి రాము, ఎడుల్ల యాదగిరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్నేని వెంకటరత్నం బాబు 75 వ పుట్టినరోజు వేడుకలు

కోదాడ టౌన్, నవంబర్20(ప్రజా జ్యోతి):

కోదాడ మాజీ సర్పంచ్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు 75 వ పుట్టిన రోజు వేడుకలను కోదాడ పట్టణంలోని అయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు.అయన అభిమానులు వెంకటరత్నం బాబును శాలువాల తో సన్మానించి వారి సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నా పుట్టిన రోజుకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లు నలజాల శ్రీనివాసరావు,నంబూరి సూర్యం, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజు, కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్,ఖాజా,కర్రి శివ సుబ్బారావు, నేమ్మాది దేవమణి ప్రకాష్,



కారింగుల అంజన్న గౌడ్, పిల్లుట్ల శ్రీనివాస్,గంధం పాండు, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, మల్లెల బ్రహ్మయ్య, మందలపు శేషు, అల్తాఫ్ హుస్సేన్, బాయ్ జాన్, రావెళ్ళ కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్, లైటింగ్ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్ తదితరులు మరియు కార్యకర్తలు నాయకులు పెద్దలు మరియు యువకులు మరియు మహిళ అభిమానులు పాల్గొన్నారు.

# వ్యాస రచన పోటీలలో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థి ప్రతిభ

## జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించిన విద్యార్థి

కోదాడ టౌన్,నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

కోదాడ: భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థి కె.గౌరీశ్రీ మంచి ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించినట్లు కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్



మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ యువత మంచి భవిష్యత్తు కోసం ప్రస్తుతం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో అధిక సంఖ్యలో కాలేజ్ విద్యార్థులు పాల్గొనగా తమ కాలేజ్ విద్యార్థి జిల్లా స్థాయిలో మూడవ బహుమతి సాధించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం కాలేజ్ లో జరిగిన కార్యక్రమం లో గౌరీశ్రీ ను చైర్మన్ రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరెస్పాండెంట్ వేణుగోపాల్ రావు, ప్రిన్సిపాల్ జీ వీ, అకడమిక్ అడ్వైజర్ మైసం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ పీ ఎన్ ఆర్ , క్యాంపస్ ఇంచార్జ్ మౌనిక లతో పాటు పలువురు లెక్చరర్లు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.

# చెక్ బౌన్స్ కేసులో నిందితురాలికి 6 నెలల జైలు

కోదాడ టౌన్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

చెక్ బౌన్స్ కేసులో నిందితురాలు కొప్పుల కామేశ్వరమ్మకు ఆరు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.4.50 లక్షల జరిమానా విధిస్తూ కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య గురువారం తీర్పు ఇచ్చారు.కోదాడకు చెందిన గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వద్ద 2017 జనవరిలో నిందితురాలు రూ.4 లక్షల 50 వేల రూపాయలు అప్పుగా తీసుకుని, ఆ మొత్తానికి సెక్యూరిటీగా చెక్ ఇచ్చినట్లు ఫిర్యాదు పేర్కొంది. సంబంధిత చెక్‌ను బ్యాంకులో జమచేయగా సరిపడ నిధులు లేకపోవడంతో అది తిరస్కరించబడింది.దీంతో, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం ఫిర్యాదుదారు తరఫున అడ్వకేట్ ఉయ్యాల నర్సయ్య కోర్టులో కేసు దాఖలు చేశారు. విచారణలో ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు, చెక్ బౌన్స్‌కు సంబంధించిన ఆరోపణలు నిజమని నిర్ధారించి నిందితురాలకు శిక్షను ఖరారు చేసింది.తీర్పు వెలువరైన నేపథ్యంలో ఫిర్యాదుదారు తరఫున వాదించిన న్యాయవాది ఉయ్యాల నర్సయ్య సంతృప్తి వ్యక్తం చేశారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు వివిఎం విద్యార్థులు

హుజూర్ నగర్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు హుజూర్ నగర్ వివిఎం పాఠశాల విద్యార్థులు నరేష్, సంజయ్ ఎంపికైనట్లు గురువారం పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ గాలి సుందరి తెలిపారు.భువనగిరి జిల్లా బొమ్మల రామారం లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని విశేష ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు నరేష్, సంజయ్ లను వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డిని, గురువారం పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ గాలి సుందరి, ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అనిత లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో మరింత ఉన్నత స్థితికి చేరాలని వారు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అలుగు నీటితో రైతుల అవస్థలు

## మేళ్లచెరువుకు వెళ్లే దారులు ఆగమాగం

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో వర్షపు నీటితో మట్టి రోడ్లన్నీ ఆగమాగం అయ్యాయి. గత రెండు నెలలుగా కురిసిన వర్షాలకు చెరువులు నిండి అలుగులు పోస్తున్నాయి. పలు గ్రామాలలో వర్షపు నీరుతో, అలుగునీటితో మట్టి రోడ్లు ప్రజలు నడవడానికి వీలులేని విధంగా మారిపోయాయి. ఈ అలుగు నీరు కొన్నిచోట్ల రోడ్లపైకి వచ్చి రోడ్లు నడవడానికి వీలు లేకుండా మారిపోతున్నాయి. అలాంటి పరిస్థితి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం నుంచి మేళ్లచెరువుకు వెళ్లే రెండు దారులు, అటు నుంచి నేలదంపాడు గుట్టల మధ్యకు వెళ్లే దారి సైతం మట్టి కొట్టుకుపోయి గుంతల మయంగా మారిపోయింది. ఐదేళ్ల తర్వాత మేళ్లచెరువు నిండి అలుగు పోస్తుండడంతో ఆ నీరంతా నిత్యం రైతులు వెళ్లి దారి నుంచే వెళుతున్నది. దీనితో మేళ్లచెరువు



కట్ట క్రింది భాగంలో అర కిలోమీటర్ వరకు దారిలో నీరు పారుతూ వాగు లాగా, గుంతలమయంగా మారిపోయింది. మేళ్లచెరువు చుట్టుపక్కల వ్యవసాయ భూములకు వెళ్లే రైతులంతా ఈ దారి నుంచే నిత్యం వెళుతుంటారు. రోడ్డుపై నీరు పారుతుండడంతో రైతులు నరకయాతన పడుతున్నారు. నడవడానికి వాహనాలపై వెళ్లడానికి వీలు లేకుండా రోడ్డంతా వాగును తలపిస్తున్నది. ప్రభుత్వ అధికారులు కల్పించుకొని రోడ్డుపై వెళ్తున్న నీటిని సైడ్ కాలువలను తవ్వి నీటిని వెళ్లే విధంగా మార్చాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు. అలాగే నేలదాంపాడు గుట్టల వైపు వెళ్లే దారిని సైతం గత నెలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి సొంత డబ్బులను వెచ్చించి జెసిబి యంత్రంతో బాగు చేయించాడు.



# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**చౌటుప్పల్, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు చెందిన సుమారు 130 మంది విద్యార్థులకు గురువారం స్థానిక దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సికిలంమెట్ల జయంత్ కుమార్, డాక్టర్ శివ ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కిరణ్, రమాదేవి, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, గోఎ పాల్గొన్నారు.




# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ..ఇన్స్పెక్టర్ మన్మధకుమార్



**చౌటుప్పల్, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి )**

: సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ సూచించారు. గురువారం దండు మల్కాపురం గ్రామంలో ప్రజలకు పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ లోన్ ఆఫర్ల పేరుతో వచ్చే అపరిచిత కాల్స్‌ను నమ్మితే మోసపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 నంబర్‌ఆయనకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఇన్స్పెక్టర్ వెంట ఎస్సై ఉపేందర్ రెడ్డి తదితర పోలీసులు ఉన్నారు.

# వాసవి క్లబ్, వనిత క్లబ్, లెజెండ్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం

**హుజూర్ నగర్ , నవంబర్ 20 (ప్రజా జ్యోతి):**

వాసవి క్లబ్, వనిత క్లబ్,లెజెండ్ దాతల సహకారంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించామని వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ పోలిశెట్టి ఝాన్సీ రాణివెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హుజూర్ నగర్ మండల ఎమ్మార్వో కవిత పాల్గొని అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ వాసవి క్లబ్, వనిత క్లబ్ లెజెండ్ దాతల సహకారంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం చేయడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం క్లబ్ మెంబర్స్ ఎమ్మార్వో ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో



ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు (కొండలు), కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిప్పిరి శెట్టి ప్రవళిక హరీష్ , కోశాధికారి కొండా లీల, జూలకంటి అప్పారావు, జూలకంటి ఉపేందర్, మమత రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, చేపూరి నరసింహారావు, పెండ్యాల నాని, గల్లా కొండలరావు, దోర్నాల దయాకర్, ఉప్పల్ రమేష్, చిలంచర్ల గీత ఆనంద్, అత్తులూరి నరసింహారావు, గుడిపాటి ప్రవీణ్ కుమార్, రాజేశ్వరి, దాసా నాగేశ్వరరావు, కామిశెట్టి శేఖర్, మురళి, వరగాని శ్రీనివాసరావు, ఏలూరి రాంబాబు, బోనాల నారాయణరావు, గుండా శ్రీనివాసరావు, గుండా రమేష్ , స్వామి, గోపి, సోమిశెట్టి ప్రవంతి, చల్లా నిత్యశ్రీ, భూపతి, శృతి, పావని, శ్యామల పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో మహిళా మృతి

**గరిడేపల్లి,నవంబర్ 20(ప్రజా జ్యోతి):**

అనుమానస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గానుగబండ గ్రామానికి చెందిన షేక్ సైదా బీ (45) గ్రామంలోనే భర్త తో కలిసి కూలీ పని చేసుకుంటూ జీవిస్తుంది. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో చక్క భజన కు వెళ్ళిన ఎవరికి చెప్పకుండా ఇంటికి వెళ్ళిందని, అదేరోజు రాత్రి 10 గంటల సమయంలో మృతురాలు తన గ్రామానికి చెందిన పోకల వెంకటేశ్వర్లు దొడ్డిలో అనుమాస్పదంగా మరణించి ఉండగా, పోకల ఆంజనేయులు పశువులకు గడ్డి వేయుటకు వెళ్లి మృతురాలి శవాన్ని చూసి బంధువులకు తెలిపాడు. మృతురాలి మరణం పై అదే గ్రామానికి చెందిన



పాలెల్లి హుస్సేన్ పై అనుమానం ఉందని భర్త షేక్ సైదా హుస్సేన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు కాగా వారికి వివాహాలు అయ్యాయి.

# రైతుసంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులు నియామకం

**-అధ్యక్షులు కట్టా కృష్ణారావు**

**-ప్రధాన కార్యదర్శిగా పారుపల్లి శ్రీనివాసరావు**

**హుజూర్ నగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో గురువారం తెలంగాణ రైతు సంఘం గ్రామశాఖ మహాసభ జరిగింది



. ఈ మహాసభలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం పాల్గొని మాట్లాడుతూ.. అధికారంలో ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పంటలకు మద్దతు ధర అందించాలన్నారు. అనంతరం రైతుసంఘం గ్రామ శాఖ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కట్ట కృష్ణారావు, పారుపల్లి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన. హుస్సేన్ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ళ వెంకటచంద్ర స్థానిక రైతు సంఘం సభ్యులు తంగేళ్ల గోపరాజు, నూకల. లక్ష్మీనరసింహ, నూకల అంజయ్య కట్ట చిన్న గోపాలరావు, గంగరాజు లింగయ్య, సతీష్ నాగరాజు రాజశేఖర్ వెంకటరెడ్డి రాకేష్ సాయి పారిజాతం సైదులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం అమావాస్య అన్న ప్రసాదన వితరణ.

**ఆలేరు నవంబర్ 20 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కార్తీక మాసం అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం గురువారం ఆలేరు బస్టాండ్ సమీపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మన పూర్వీకులు పెద్దలు చెప్పిన ప్రకారం అమావాస్య రోజు అన్న ప్రసాదం చేయడం చాలా శ్రేష్ట కరము ప్రతినెల అమావాస్య రోజు దాతల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నీల రామన్న, ఐడియా శ్రీనివాస్ ,సరబ్ సంతోష్, సముద్రాల రవి, పవన్, శీను, ప్రకాష్, శ్రీనివాస్ ,ఆంజనేయులు, రఘు, వెంకటేష్, ఆంజనేయులు, శ్రీనివాస్, మల్లేష్ ,శ్రీధర్, జగదీష్ వెంకటేష్ ,శివ ,ప్రశాంత్ ,శ్రీధర్ సంతోష్, సందీప్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం సమానత్వం కోసం సిపిఐ నిరంతర పోరాటాలు

## -సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి

**హుజూర్ నగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి)**

దేశంలోని అట్టడుగు వర్గాలకు న్యాయం సమానత్వం కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. గద్వాలలో ప్రారంభమైన ప్రచార జాత హుజూర్ నగర్ చేరుకున్న సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అధికారం లేకున్నా 100 సంవత్సరాలు ప్రజా ఉద్యమాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు.కమ్యూనిస్టులు అందరూ ఒక పార్టీగా ఏర్పడి, లౌకిక భావజాలం ఉన్న పార్టీలన్నీ



ఐక్యంగా బిజెపిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ దేశాలు మూడో ప్రపంచ దేశాలతో రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ప్రపంచంలో దేశంలో సమర్ధవంతంగా నడుస్తున్నాయి కమ్యూనిస్టు ప్రభుత్వాలే అని, ప్రజా సమస్యల పరిష్కారంలో అవి సమర్థవంతంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు.బీహార్ ఎన్నికల్లో బిజెపి అనేక జిమ్మిక్కులు చేసినప్పటికీ అధికారం చేపట్టేందుకు స్థానాలు వచ్చాయి కానీ, ప్రజాబలం ప్రతిపక్షాలకే దక్కిందన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. నష్టాల్లో ఉన్నాయంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం, కార్పొరేట్ వ్యక్తులకు అప్పులు రద్దు చేయడం చేస్తూ పెట్టుబడిదారీ వర్గానికి న్యాయం చేస్తుందన్నారు. బిజెపి పార్టీ ప్రభుత్వం ప్రమాదకరమైందని దానిని లౌకిక శక్తులన్నీ ఐక్యమత్యంతో ఎదుర్కోవాలన్నారు.

### పేదవాళ్ల మౌలిక సమస్యలు అట్లానే ఉన్నాయి

### - ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయినప్పటికీ పేదవాళ్ల మౌలిక సమస్యలు అట్లానే ఉన్నాయని ఎమ్మెల్సీ, సిపిఐ




రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెలికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల నరసింహ అన్నారు. బిజెపి కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశ సంపద కొన్ని వర్గాల వద్దనే కేంద్రీకృతమైందన్నారు. విద్య వైద్యం గృహవసతి లాంటి సమస్యలు పేదలు ఈనాటికి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యం పైనే అనేక కుటుంబాల ఆధారపడ్డాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి అన్నారు. పౌర హక్కులు అందుబాటులో ఉండడం లేదని, నియంతృత్వ విధానాలతో ప్రభుత్వాలు నడుస్తున్నాయని సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.సిపిఐ ఏర్పాటు నుండి ప్రజా సమస్యలే లక్ష్యంగా ఉద్యమిస్తున్నామని ఆనాటి వారసత్వాన్ని ఈనాటి ప్రజలు నిలబెట్టాలన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభతో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు ఒక ప్రేరణ కలిగించేలా బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మొదట ప్రచార జాతకు జాతీయ మహిళా సమాఖ్య, సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బోనాలతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక అమావాస్య సందర్బంగా సాయి సిద్ధార్ధ స్కూల్‌లో ఆధ్యాత్మిక వేడుకలు



**కొండమల్లేపల్లి, నవంబర్ 20,(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి సిద్ధార్థ పాఠశాల ఆధ్వర్యంలో కార్తీక మాసం అమావాస్య రోజున బ్రాహ్మణ సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సభ్యులతో కలిసి పరమేశ్వరునికి అభిషేకం, అర్చనలను నిర్వర్తించారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ, వనం సమారాధన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను సాయి సిద్ధార్థ పాఠశాల నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. పరమేశ్వరుని కృప అందరికీ ఉండాలని ఆశీర్వదించారు.కార్యక్రమంలో పురోహితులు పాల గణపతిశర్మ, పాల సదాశివశర్మ, దేరం జయప్రకాశ్ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. పాఠశాలలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని వారు పేర్కొన్నారు.పరమశివునికి వృద్ధాభిషేకంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సభ్యులు, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఆమనగంటి రాజశేఖర్ రావు, ఊట్కూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్, రమేష్, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం

**హాజరైన మోదీ, చంద్రబాబు**

**పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం**

**నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం**

**సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు**

**హైదరాబాద్,**

జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది. నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్స రంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### – జిల్లావైద్య,ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్

**వేములపల్లి , నవంబర్ 20,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలను అందించాలనిజిల్లావైద్య,ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ఆదేశించారు . గురు వారం వేములపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు.ఓపీ విభాగం, ల్యాబ్, పేషెంట్ వార్డులతో పాటు ప్రసూతి గదిని పరిశీలించారు. అనంతరంఆ యనమాట్లాడుతూ శీతాకాలంలో విపరీతమైన చలి కారణంగా వ్యాపించే సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహనకల్పించాలని వైద్యధికారికి,ఫీల్డ్ స్టాఫ్ , సిబ్బందికి కి ఆయన సూచించారు .సామాజిక వ్యక్తిగత పరిశుభ్రత అంటువ్యాధుల నిర్మూలన తదితర అంశాలపై ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రాముఖ్యతను వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలోపాములపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యధికారిడా.ఎ.సత్యనారా యణ, డా. సంజయ్, స్టాఫ్ నర్స్ రాములమ్మ,ల్యాబ్ టెక్నీషియన్, లక్ష్మినారాయణ, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమాలకు ఊపిరిలూదిన చరిత్ర సిపిఐది

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి వ్యాఖ్య



**కోదాడ టౌన్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):**

భారత రాజకీయరంగంలో వందేళ్ళ సుదీర్ఘ ప్రయాణం కలిగి ప్రజా ఉద్యమానుకి ఊపిరిలూదిన మహోన్నత చరిత్ర సిపిఐ



పార్టీది అని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. గురువారం నాడు సూర్యాపేట జిల్లా కోదాడలో సిపిఐ ప్రచార జాత విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వతంత్ర భారతదేశంలో గత 78 సంవత్సరాలుగా అనేక ప్రభుత్వాలు వస్తూపోతున్నాయి కానీ ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని మనకంటే ఎంతో వెనుక స్వాతంత్రం వచ్చిన దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని కేవలం కరీబియన్ దేశ జనాభా లక్షలన్నర మాత్రమే అని ఆ దేశంలోని క్రీడాకారులు 150 కోట్లు ఉన్న భారత్ కంటే ఎంతో ముందు ఉన్నారని అందరూ గ్రహించాలని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈనాడు భారత పార్లమెంట్లో ఉన్న అనేకమంది పార్లమెంటు సభ్యులు నేర చరిత కలవారేనని భారత దేశంలో గత ఎనిమిది దశాబ్దాల కాలంలో ఒక్క నేర చరిత్ర ఉన్న వ్యక్తిని కూడా సిపిఐ పార్టీ ఎమ్మెల్యేగా గాని ఎంపిక గాని టికెట్ కేటాయించలేదు అది సిపిఐ పార్టీ కున్న చిత్తశుద్ధి అని ఆయన అన్నారు అధికారం ఉన్న లేకపోయినా ప్రజా పోరాటాలె లక్ష్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం సిపిఐ కార్యకర్తలు... నాయకత్వం ముందు ఉంటారని అందువల్లనే తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయ్యిందని ప్రత్యేక తెలంగాణ సాధనలో సిపిఐ పార్టీ క్రియాశీలక పాత్ర పోషించింది అని ఆయన సగర్వంగా ప్రకటించారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ ఎస్కే లతీఫ్ బత్తినేని హనుమంతరావు పాల్గొన్నారు.



# వందేళ్లుగా పేదల కోసం పోరాడుతుంది.. సిపిఐ

### మావోయిస్టులను చంపుతూ నరహంతకులుగా మారుతున్న బిజెపి సర్కార్

### శతాబ్ది ముగింపు ఉత్సవాల సభకు లక్షలాదిగా తరలిరావాలి

### - సిపిఐ ప్రచార బస్సు జాత లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మిర్యాలగూడ, నవంబర్ 20,( ప్రజాజ్యోతి ):**

వంద ఏళ్ళుగా పేదలకు అండగా ఉండి పోరాటాలు జరుపుతున్నది సిపిఐ పార్టీ ఎర్రజెండా మాత్రమేనని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. వందేళ్ళ సిపిఐ వారోత్సవాల ముగింపు విజయవంతానికి ఈ నెల 15న గద్వాల్ లో ప్రారంభమైన బస్సు జాత గురువారం మిర్యాలగూడ పట్టణానికి చేరుకుంది. ఈ జాతకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి బైపాస్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదా నికి, పెట్టిబడిదారులకు, భూస్వామ్య,పెత్తందారులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసి ప్రజాద్యమాలు నడిపింది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనన్నారు. చరిత్రను ప్రజలకు తెలిపేందుకు నిర్వహిస్తున్న ప్రచార జాతకు జాతకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల నర్సింహా, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్ లు సారద్యం వహిస్తున్నారన్నారు. బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు. బీజేపీ ఏ రోజు కూడా దేశం కోసం పోరాడలేదు అని,ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్క రోజు జైలు కు వెళ్లలేదు కానీ,దేశభక్తి పేరుతో ఓట్లు అడుగు తారని విమర్శించారు. బిజెపి దేశంలో ప్రజల మధ్య మత విద్వేశాలు, భావోద్వేగాలురెచ్చగొడుతూ వరుసగాఅధికారం నిలబెట్టుకుంటుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతూ సంపన్నులు మరింత సంపన్నులు అవుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారన్నారు రైతులు కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు బిజెపి తెచ్చిందని వీటి రద్దు కొరకు సిపిఐ నిరంతరం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దేశంలో నక్సలిజని అంతం చేయాలని దురాలోచనతో మావోయిస్టులను బూటకపు ఎన్ కౌ%శీ%టర్ పేరుతో కాల్చి చంపుతూ నరహంతకులుగా బిజెపి ప్రభుత్వంవ్యవ హరిస్తుందనివిమర్శించారు. మావోయిస్టులు ఏదైనా నేరాలు చేసివుంటే వారిని అరెస్ట్ చేసి చట్టబద్ధంగా విచారణ జరిపించాలని ఇలాంటి ఫేక్ ఎన్ కౌంటర్లు చేయడం విచారకరమని, బూటకపు ఎన్ కౌంటర్ లపై సమగ్ర విచారణ చేయాలని డిమాడ్ చేశారు. బాల నరసింహ మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26న,ఆవిర్భవించి నేటికీ భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి




చేసుకుంటున్న సందర్బంగా డిసెంబర్ 26 న,ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రవణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,పబ్బు వీరస్వామి,కె ఎస్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బి జగన్, గణేష్ నాయక్, జిల్లా యాదయ్య,ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం డి సయీద్,బిల్లా వెంకయ్య దిరావత్ లింగనాయక్, మండల కార్యదర్శులు అంజనపల్లి రామలింగం,ధనవత్ శాంత, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టి యూ సి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి

### ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో సబ్బుల పంపిణీ

**నల్లగొండ టౌన్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి)**

ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు.గురువారం నల్గొండ పట్టణంలోని 13వ వార్డులో ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు సబ్బులు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ సీ డీ ఎస్ పిడి



కృష్ణవేణి, ఐ ఎన్ టి యూ సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మొయినుద్దీన్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి జమాలుద్దీన్, అంగన్వాడి రాష్ట్ర నాయకురాలు మల్లీశ్వరి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, అంగన్వాడి ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షురాలు దేవి రెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి ఇప్పుడేం చేస్తారో చూడాలి

**ప్రాసిక్యూషన్‌కు కేటీఆర్‌ను అనుమతించడంపై బండి సంజయ్**

**బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారన్న బండి సంజయ్**

**గవర్నర్ ప్రాసిక్యూషన్‌ను అనుమతి ఇవ్వవద్దనే సీఎం కోరుకున్నారని వ్యాఖ్య**

**అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తానని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని వెల్లడి**

**హైదరాబాద్,**

ఫార్ములా ఈ–కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్యమంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు. అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తామని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చినందున ఆ దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టుల అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అమాయక యువత అర్థం చేసుకోవాలని సూచించారు.

# సంక్షేమ పథకాలు అమలు చేయలేకే కుట్రలు

**కేటీఆర్‌పై చార్జిషీట్‌కు గవర్నర్ అనుమతి**

**ఈ అంశంపై స్పందించిన ఎమ్మెల్సీ కవిత**

**కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పనిలేదని విమర్శ**

**సంక్షేమ పథకాలు అమలు చేయలేకే కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండిపాటు**

**హైదరాబాద్,**

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకి రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంపై ఆయన సోదరి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇతరులపై కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పని లేదని ఆమె ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యం కారణంగా బస్తీల్లో ప్రజల ముఖం చూసే ధైర్యం కూడా కాంగ్రెస్ నేతలకు లేదని విమర్శించారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రతిపక్ష నేతలపై కుట్రపూరితంగా కేసులు పెడుతున్నారని ఆమె మండిపడ్డారు. దేశంలో ప్రస్తుతం కుట్రపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని, అందుకు తెలంగాణలోనే అనేక ఉదాహరణలు ఉన్నాయని కవిత అన్నారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశంలో చట్టం, న్యాయం ఉన్నాయని గుర్తుచేశారు. ఈ రాజకీయ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తాము నంబర్ వన్ అయితే, మిగతా వాళ్లంతా 2, 3, 4 స్థానాల్లోనే ఉంటారని ఆమె వ్యాఖ్యానించారు.

## 80 కోట్ల మంది పేద ప్రజలకు

# ఉచిత బియ్యం పంపిణీ

**భారత ప్రజాపంపిణీ వ్యవస్థను చూసి ప్రపంచదేశాలు ఆశ్చర్యపోతున్నాయి**

**ఆహార భద్రత వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి**

**కేంద్ర ఆహార, పౌరసరఫరాలు,ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి**

**నల్లగొండ నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

ఆహార భద్రతలో భాగంగా దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రతినెల 5 కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశం లో కేంద్ర మంత్రి మాట్లాడారు. కోవిడ్ మహావిపత్తులో ఏ ఒక్కరూ ఆకలితో చనిపోకూడదన్న ఉద్దేశం తో ఆహార భద్రత కింద పేదలంద రికి 5 కిలోల చొప్పున 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నా మని ,ఇది 2030 వరకు ఇది కొన సాగించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలో ఇంత



పెద్ద మొత్తంలో పేదలకు ప్రతినెల 5 కి లోల బియ్యం ఇవ్వటం లేదన్నారు. ఆస్ట్రేలియా,జర్మనీ యూరోపియన్ దేశాలలో సైతం ఇలాంటి పద్ధతి లేదని, భారత ప్రజా పంపిణీ వ్యవస్థను చూసి ఇతర దేశాలుఆశ్చర్యపోతున్నాయని, ప్రపంచంలో నే భారత ఆహార భద్రత పథకం మోడల్ గా తీసుకురావడం జరిగిందని వెల్లడించారు.ప్రపంచ బ్యాంకు సైతం ఇటీవల నివేదికలో భారత దేశంలో అత్యంత ఎక్కువ మందికి ఆహార భద్రత కింద ఉచిత ఆహారం పంపిణీ చేస్తున్న విషయాన్ని పేర్కొన్నట్లు వెల్లడించారు. ధాన్యం సేకరణ పై కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వ్యాప్తంగా రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నామని, ప్రస్తుతం 915 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం దేశంలో ఉందని,ఆహార భద్రత వ్యవస్థను పటిష్టం చేసేందుకు రేషన్ కార్డులన్నిటిని డి జి టలైట్ చేయడం జరిగిందని తెలి పారు.నల్గొండ జిల్లా ధాన్యం ఉత్పత్తి, ధాన్యం సేకరణలో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని, ప్రస్తుతం నూతనంగా ప్రారంభించిన ఎఫ్ సి ఐ డివిజనల్ కార్యాలయ ఆవరణలో ఉన్న గోదాంలో 62 వేల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందని, ప్రభుత్వం భూమి ఇస్తే మరో ఎఫ్సిఐ గోదామును నల్గొండ జిల్లాలో ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. 2014 –15 నుండి తెలంగాణ లో ధాన్యం సేకరణను 600% పెంచినట్లు చెప్పారు.ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ ద్రవ్య వల్బణంతో బాధపడుతున్నాయని, ఇండియాలో కేవలం 25 శాతం మాత్రమే ఉందని రైతులు వరి వైపే కాకుండా ఆయిల్ సీడ్స్ ,వాణిజ్య పంటలు పండించాలని కోరారు. కోవిడ్ సమయంలో ప్రజా పంపిణీ వ్యవస్థ కు సంబంధించి తెలంగాణకు రావాల్సిన సబ్సిడీ 343 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేస్తామని చెప్పారు.అలాగే సిఎం ఆర్ డెలివరీకి సంబంధించిన వాటిని కూడా మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాని కి 2024– 25 సంవత్సరానికి సం బంధించి బాయిల్డ్ రైస్ లక్ష్యాన్ని పెంచాలని, పదేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 1400 కోట్ల రూపాయలను సీ ఎంఆర్ బకాయిలు చెల్లించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధిం చి సబ్సిడీ 343




కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, 202 4– 25 ఖరీఫ్ సీఎంఆర్ డెలివరీ కాలపరిమితిని 60 రోజులు పెంచాలని,దీనివల్ల రైసు మూమెంట్ కు సులభం అవుతుందని, 2025– 26 కు సంబంధించి ధాన్యం సేకరణ టార్గెట్ ను 80 లక్షల మెట్రి క్ టన్నుల నుండి పెంచాలని, ప్రస్తు త ఎఫ్సిఐ గోదాంలో లక్ష మెట్రిక్ ట న్నుల సామర్థ్యం వరకు పెంచాలని కోరారు. దేశంలో తెలంగాణ ఖరీఫ్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించిందని, 80 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్నదని, ఇదివరకే 29 వేల కోట్ల రూపాయల ను ధాన్యం కొనుగోలుపై ఖర్చు చేయడం జరిగిందని ,రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలో 8800 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చామని, ఆహార భద్రత కింద ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్న బియాన్ని ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా బత్తాయి పంటకు ప్రసిద్ధి చెందిందని, అందువల్ల జిల్లాలో 2500 మెట్రి క్ టన్నుల సామర్థ్యం కలిగిన బత్తాయి కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయా లని, ధాన్యానికి సంబంధించి ప్రైవేటు ప్రభుత్వ భాగస్వామ్యంలో లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదామును మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. నల్గొండ పా ర్లమెంట్ సభ్యులు కుందూరు రఘు వీర్ రెడ్డి ,భారత ఆహార సంస్థ ఈడి వనిత శర్మ మాట్లాడారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ జిల్లా కలె క్టర్ ఇలా త్రిపాఠి, రెవెన్యూ అద న పు కలెక్టర్ జె.శ్రీనివాస్, భారత ఆ హార సంస్థ జిల్లా మేనేజర్ రాజు, ఎ ఫ్సిఐ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

